# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శనివారం, 26 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 268 పేజీలు 06 వెల : 6/-


# ఒక్క పాకిస్తానీని ఉండనివ్వొద్దు..

- రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్‌లో సూచించిన కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా
- తమ ప్రాంతంలోని పాకిస్తానీలను గుర్తించి వెనక్కి పంపాలని ఆదేశం
- తెలంగాణలో 208మంది పాకిస్తానీయులు
- గడువులోగా తిరిగి వెళ్లాలని డిజిపి ఆదేశం
- ముఖ్యమంత్రులకు అమిత్ షా పిలుపు

**న్యూఢిల్లీ :** కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి, దేశం వీడేందుకు నిర్దేశించిన గడువు తరువాత ఏ పాకిస్తానీనీ భారత్‌లో ఉండనివ్వరాదని ఆదేశించినట్లు అభిజ్ఞ వర్గాలు వెల్లడించాయి. పాకిస్తానీలకు జారీ చేసిన అన్ని వీసాలను ఈ నెల 27 నుంచి రద్దు చేస్తున్నట్లు భారత్ గురువారం ప్రకటించింది. మంగళవారం పహల్‌గామ్‌లో పర్యాటకులతో సహా 26 మంది వ్యక్తులను బలిగొన్న ఉగ్ర దాడిపై రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తిరిగి రావలసిందిగా పాకిస్తాన్‌లో నివసిస్తున్న భారత జాతీయులకు కేంద్రం సలహా ఇచ్చింది. హెూమ్ శాఖ మంత్రి స్వయంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి గడువు తరువాత భారత్‌లో ఏ పాకిస్తానీ బస చేయకుండా చూడాలని వారిని కోరినట్లు ఆ వర్గాలు తెలియజేశాయి.

మిగతా 5లో..





# ఐక్యంగా ముష్కర చర్యలను ఎదుర్కొందాం

## ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ

పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటున్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేయండి

## పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)ను భారత్‌లో కలపండి.. ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డివిజ్ఞప్తి..

### పహల్‌గామ్ దాడికి నిరసనగా హైదరాబాద్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

జమ్మూకశ్మీరులోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా బదులివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో కలిపేయాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి చర్యలకు భారతీయులంతా మద్దతుగా ఉంటారని చెప్పారు. ఈ విషయంలో ఇందిరాగాంధీని స్ఫూర్తిగా, ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. 1967, 1971లో ఇలాంటి దాడులు జరిగినప్పుడు అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ పాక్‌కు గట్టి జవాబు ఇచ్చారని గుర్తుచేశారు. పాకిస్థాన్‌ను.. పాక్, బంగ్లాదేశ్‌గా రెండు ముక్కలు చేశారని చెప్పారు. ఆ సమయంలో ఇందిరాగాంధీని వాజ్‌పేయి దుర్గామాతగా అభివర్ణించారని తెలిపారు. దుర్గామాత భక్తులుగా ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని ఉగ్రమూకలకు గట్టిగా జవాబివ్వాలని మోదీకి సూచించారు. పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం హైదరాబాద్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్‌తో పాటు భారత్ సమ్మిట్-2025కు వచ్చిన పలువురు విదేశీ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పహల్గాంలో భారతీయుల మీద పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడులు చేసి 26 మందిని పొట్టనబెట్టుకున్నారన్నారు. ప్రశాంత వాతావరణంలో దేశం అభివృద్ధి పథం వైపు నడుస్తున్న సందర్భంలో పాక్ ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి చేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భారత ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ విషయంలో 140 కోట్ల భారతీయులంతా ఏకమై రాజకీయాలకు అతీతంగా, పార్టీ సిద్ధాంతాలకు అతీతంగా ఉగ్రవాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై పోరులో భారత ప్రభుత్వానికి అండగా నిలబడతామన్నారు. ఈ విషయంలో ప్రజలు కూడా ప్రధాని వెంట ఉంటారని, ఉగ్రవాదులకు



ఇక్కడి నుంచే హెచ్చరికలు జారీ చేస్తున్నామని చెప్పారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అందరం ఏకమై ఉగ్రవాదాన్ని అంతమొందించి, ప్రపంచానికి ఆదర్శంగా నిలుద్దామని పిలుపునిచ్చారు. పహల్గాం దాడి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని, ఆ కుటుంబాలకు అండగా నిలబడతామని చెప్పారు. కొవ్వొత్తుల ర్యాలీలో భారత్ సమ్మిట్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. సమ్మిట్‌కు దాదాపు వంద దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. వారిలో చాలావరకు ర్యాలీకి హాజరయ్యారు. ఉగ్రదాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు.

# ఉగ్రదాడిని ముక్తకంఠంతో ఖండించిన ముస్లింలు, అఖిలపక్ష నాయకులు



5లో..

# ఇది రైజింగ్ తెలంగాణ



- భారత్ సమ్మిట్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నాం
- సమ్మిట్ ద్వారా పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం
- కాంగ్రెస్ మూల సిద్ధాంతాల ఆధారంగానే సదస్సు : భట్టి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఇది రైజింగ్ తెలంగాణ అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ భారత్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణకు పె ట్టుబడులు ఆహ్వానించానున్నామన్నారు. ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన నిపుణులు హాజరైనట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రోగ్రెసివ్ ఆలోచనలో తెలంగాణను ప్ర పంచానికి ఒక మోడల్‌గా చూపేందుకు భారత్ సమ్మిట్ గొప్ప కార్యక్రమంగా భావించి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఆయన తెలిపారు. 100 దేశాలకు పైబడిన ప్ర భు త్వ అధినేతలు, ప్రతినిధులు, కార్పొరేట్ దిగ్గజాలు ఇలా మొ త్తంగా 450 మంది ప్రపంచవ్యాప్తంగా ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సమ్మిట్‌లో టెర్రరిజంపై డిక్లరేషన్ చేయనున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత్ సమ్మిట్ ద్వారా కాంగ్రెస్ దిశా నిర్దేశం చేస్తుందని ఆయన అన్నారు. ప్రపంచంలో కోల్డ్‌వార్ జరుగుతు న్న సమయంలో ప్రపంచం మొత్తం రెండు కూటములుగా విడిపోయిన సమయంలో కొన్ని దేశాలతో కలిసి ఆనాటి ప్రధాని పండిట్ లాల్ నెహ్రూ

మిగతా 5లో..

# రేవంత్ రెండు జాతీయ పార్టీల సీఎం

- వరంగల్‌లో కేసీఆర్ ఏం చెప్తారోనని అందరిలో ఆసక్తి
- చరిత్రలో నిలిచింది టీడీపీ,బీఆర్ఎసలే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగానే అసెంబ్లీకి వస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయనను తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు నిర్విరామ కృషికి సిద్ధమవుతున్నాయని తెలిపారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి బజారు భాష మాట్లాడుతున్నారని, అలాంటి వ్యక్తులున్న సభకు 47 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కేసీఆర్ ఎందుకు రావాలని ప్రశ్నించారు. కేసీఆర్ వయసును, స్థాయిని చూడకుండా దుర్భాషలాడే ముఖ్యమంత్రి ఉన్నపుడు.. ఆ దూషణలు వినడానికి అసెంబ్లీకి రావాలా? అని నిలదీశారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి తమనే తట్టుకోలేకపోతున్నారని, ఇక కేసీఆర్ వస్తే వారంతా అసెంబ్లీ నుంచి పారిపోయే పరిస్థితి వస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వాళ్లకు సమాధానం చెప్పేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం ఉన్నామన్నారు. ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరగనున్న




నేపథ్యంలో శుక్రవారం కేటీఆర్ కొందరు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.

మిగతా 5లో..



since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
26-04-2025
2

## పదవ తరగతి చదివిన, చదువుతున్న విద్యార్థులకు ఎడ్యుకేషన్ కౌన్సెలింగ్

- పాల్గొన్న జేఎన్టీయూహెచ్ మహబూబాబాద్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్లు
- పాల్గొన్న కేంద్రీయ విద్యాలయ ఇంచార్జీ ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో 2024-25, మరియు 2025-2026 చదువుతున్న విద్యార్థులకు జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో తరుణ్ ఉత్సవ్ లో భాగంగా శుక్రవారం పాఠశాలలో ఎడ్యుకేషన్ గైడెన్స్, కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కెమిస్ట్రీ ప్రొఫెసర్ ప్రసాద్ పిన్నోజు విద్యార్థులకు సంబంధిత సబ్జెక్టుపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో విద్యార్థులు సైన్స్ పై ప్రత్యేక దృష్టి సారించి మంచి ఫలితాలను సాధించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ మరియు కంప్యూటర్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.వి. ప్రసాద్ కంప్యూటర్ పట్ల అవగాహన, ఎలక్ట్రానిక్స్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు గిరిధర్ కుమార్ శుక్ల, రితీష్ కుమార్ మౌర్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా శిక్షకుల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

### ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




సింగరేణి ఏరియా వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ)ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరంలో నిర్వహించు వేసవి క్రీడా శిబిరంలో పలు క్రీడలో అభ్యాసకులకు శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన శిక్షకుల నుండి దరఖాస్తులు కోరడం జరుగుతుందని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలకు వేసవి శిక్షణ కొరకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, వాలీబాల్, ఫుట్ బాల్ తదితర క్రీడాంశాలలో శిక్షణ ఇచ్చే ందుకు అర్హత కలిగిన శిక్షకుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి, సోమగూడెం, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ పట్టణాలకు చెందిన శిక్షకులు ఏప్రిల్ 28 లోపు పట్టణంలోని ఏరియా జిఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. ఆయా క్రీడల్లో అనుభవం కలిగిన పిఈటి లు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు అర్హులని తెలిపారు. వీరికి 25 రోజుల శిక్షణకు గౌరవ వేతనం సైతం అందిస్తామన్నారు.

## నూతన యంత్రాలతో అధికోత్పత్తి సాధించాలి

### ఏరియా జిఎం జి దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



నూతన యంత్రాలతో రక్షణతో కూడిన అధికోత్పత్తిని సాధించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. ఏరియాలోని కేకే ఓసిపి గనిలో నూతనంగా 40 టన్నుల క్రేన్ యంత్రాన్ని శుక్రవారం ఏరియా జిఎం జి దేవేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేకే ఓసీపీ ప్రాజెక్టు పనులు ఈ క్రేన్ ప్రారంభంతో వేగంగా, సమర్థవంతంగా సాగే అవకాశం ఉందన్నారు. క్రేన్ కి సుమారు 1,73,40,824 రూపాయలు హెచ్చించి, అందుబాటులో తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్ వంశీధర్, ఇంచార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఓసిపి పిట్ కార్యదర్శి మర్రి కుమారస్వామి, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏఐటీయూసీ ఇంచార్జ్ ఆంజనేయులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పట్టణ క్రీడాకారులు డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం మార్కెట్ ప్రాంతం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కర్రసాము, కరాటే క్రీడాకారులు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేసి, మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో 30 మంది మరణించగా, మిగతావారు గాయపడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి కనపర్తి రమేష్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, అడ్వైజర్ హరికృష్ణ, సీనియర్ మాస్టర్లు రాజేష్, రమేష్ రాజా, రవి, కృష్ణ, కుమార్, శృతి, హర్ష, రాజేశం, క్రీడాకారులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష పడినట్లు రెంజల్ ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. కందకుర్తి ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ దగ్గర శుక్రవారం నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్లో పరిమితికి మించి మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన నీలా గ్రామానికి చెందిన షేక్ అక్బర్ అనే వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. ఆ వ్యక్తిని స్థానిక పోలీసులు కోర్టులో హాజరుపరచగా బోధన్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మెజిస్ట్రేట్ శేష తల్పసాయి 2రోజులు జైలు శిక్ష విధించారు.

# ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

- వక్ఫ్ జె.ఏ. సి. ఆధ్వర్యంలో జిల్లా అంతటా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన
- కాశ్మీర్ ఎప్పటికీ భారత అంతర్భాగమే, జిల్లా వక్ఫ్ జె.ఏ.సి. కన్వీనర్ ఇక్బాల్
- నరమేధంతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త






ఉగ్రవాదులను తుద ముట్టించి అసువులు బాసిన వారికి శాంతి చేకూర్చాలి ఉగ్రవాదాన్ని అంత మొందించి, భారత దేశము ప్రపంచానికి మరో మారు శాంతి సందేశాన్ని ఇవ్వాలని మహబూబాబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. కాశ్మీర్ పహల్గవ్ లో ఉగ్రవాదుల హేయమైన ఘటనను నిరసిస్తూ ఇస్లాం పర్సనల్ లా బోర్డు ఆదేశాలు మరియు ఎం.ఐ.ఎం పార్టీ అధ్యక్షులు సలావుద్దీన్ ఓవైసీ పిలుపుమేరకు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని మహబూబియా మస్జిద్ ఎదురుగా జుమా నమాజ్ తర్వాత పెద్ద యేత్తున,భారీ సంఖ్యలో ముస్లిములు నల్ల రిబ్బను ధరించి,నల్ల జెండాలతో మహమ్మద్ ఇక్బాల్ అధ్యక్షతన నిరసన తెలిపినారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ ఉగ్రవాదుల కాల్పులలో అసువులు బాసిన కుటుంబాలకు ముస్లిం సమాజం ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నది అన్నారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించినారు. ఉగ్రవాదులు కాల్పులు జరిపి, మానవ ప్రాణాలను బలి కొని, భారతీయుల యొక్క మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని తెలిపినారు. కాశ్మీర్ ఎప్పటికీ భారతదేశంలో అంతర్భాగమని పేర్కొన్నారు. కాశ్మీర్ భారతదేశ కిరీటమని తెలిపినారు,భారతదేశము నుండి కాశ్మీర్ ను ఎవ్వరూ, ఎప్పటికీ విడదీయలేరని అన్నారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని సమూలంగా అంత మందించినప్పుడే ఈ ఘటనలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలుగుతుందని తెలిపినారు. ఈ సమయంలో ప్రజలు మతవిద్వేషాలకు లోను కాకుండా మతసామరస్యాన్ని, సహనాన్ని పాటించాలని కోరి నారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ నాయక్, హరుణ్, మహ మ్మద్ ఇమాముద్దీన్, జానీ,ఇస్మాయిల్,రహీం పటేల్, ఫజల్ ,అనిస్, యూసుఫ్,వాహేద్,ఇబ్రహీం ,ఖాసిం పాల్గొన్నారు.

## పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలి

### సింగరేణిలో నూతన గనులు ప్రారంభించాలి

### రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) పార్టి రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్

### పహల్గాం మృతులకు ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని, అదేవిధంగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ గనులు ప్రారంభించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథేవాలే) రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ఆయన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరిగొమ్ముల స్నేహలత, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా పహల్గాం ఉగ్రదాడిలో ఊచకోతకు బలైన 26 మంది మృతులకు సంతాపం వ్యక్తం చేస్తూ, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రవి కుమార్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైతే పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు జరిపిస్తామని హామీలు ఇచ్చి, అధికారం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. పట్టణంలో ఏజెన్సీ యాక్ట్ అమల్లో ఉండటంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో పట్టణ అభివృద్ధి కుంటుపడిందని, సత్వరమే ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ గనులు కాకుండా అన్ని భూగర్భ గనులను తీసుకువస్తామని ఊకదండు హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో ఓటమిపాలైందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారంటీలను మేనిఫెస్టోలో పెట్టి, అందులో ఒక్క గ్యారంటీని నెరవేర్చక పోయిందని ఆరోపించారు. పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఓపెన్ కాస్ట్ గనులను తగ్గించి, భూగర్భ గనులను ప్రారంభించాలని, దాంతో నిరుద్యోగం తగ్గి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్రజా సమస్యలపై ఆర్పిఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, పార్టీకి ప్రజల సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నాయకులు రేణికుంట్ల శ్యాంసుందర్, మహిళా రాష్ట్ర మహిళా నాయకురాలు జక్కా ఎస్తేర్, జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు రహమత్ ఖాన్, జిల్లా ఇంచార్జ్ పులిపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ధరంపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, కార్యదర్శి లక్కాకుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కన్నూరి కృష్ణ, మామిడిపల్లి ప్రకాష్, భారత తిరుపతి, తాజుద్దీన్, శంకర్, శ్రావణ్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మహిళల హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఏప్రిల్ 28, 29, 30న మూడు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి 54వ సీనియర్ మహిళల హ్యాండ్ వాల్ ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతం చేయాలని హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ కోరారు. శుక్రవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి సౌజన్యంతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి 20 మంది క్రీడాకారుల చొప్పున, 200 మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనడం జరుగుతుందని, అదనంగా 50 మంది క్రీడల శిక్షకులు, సిబ్బంది సైతం పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి 20 మంది సీనియర్ మహిళ క్రీడాకారులను ఎంపిక చేసి, వారికి ప్రత్యక్ష శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఛాంపియన్షిప్ పోటీలకు అవసరమైన ఏర్పాట్లు సింగరేణి యాజమాన్యం చేస్తుందని, దీనికి గాను సింగరేణి యాజమాన్యానికి, ఏరియా జిఎం జి దేవేందర్ నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు గోనే శ్యాంసుందర్ రావు, అసోసియేషన్ చైర్మన్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు ల ఆధ్వర్యంలో ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతంగా నిర్వహించడం కొరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలు గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రం తరపున ప్రాతినిధ్య వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ అసోసియేషన్ కోశాధికారి అల్లువెల్లి రమేష్ రెడ్డి, కోచ్ సునార్కర్ అరవింద్, ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు కాంపల్లి సమ్మయ్య, సభ్యులు కర్ర మహేందర్ రెడ్డి, రాజేశ్వర్, రాజమొగిలి లు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మైనారిటీ కళాశాల విద్యార్థినీల సత్తా

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ లో కల తెలంగాణ మైనార్టీ బాలికల కళాశాల విద్యార్థినీలు మంచి ఫలితాలు సాధించి, సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మందపెల్లి సంధ్య మాట్లాడుతూ, కళాశాల నుండి ద్వితీయ సంవత్సరం బైపిసి లో బి సాత్విక 980/1000 మార్కులు, ఎంపిసి లో అజ్మర్ బి 974/1000 మార్కులు సాధించారని, అదే విధంగా మొదటి సంవత్సరం బైపిసి లో ఏ లిఖిత 429/440 మార్కులు, ఎంపిసి లో సిద్ర కోహ్నిన్ 463/470 మార్కులు సాధించారని తెలిపారు. కళాశాల నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 15 మంది విద్యార్థినీలు 900 పైగా మార్కులు సాధించారని, అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 14 మంది విద్యార్థినీలు 400 పైగా మార్కులు సాధించారన్నారు. ఈసందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతకైనా మెరుగైన ఫలితాలు సాధించడం కోసం ఇంకా కృషి చేస్తామని తెలిపారు. కళాశాలలో 120 మంది విద్యార్థులతో ఎంసెట్ క్రాష్ కోర్స్ ఈ సంవత్సరం నుండి ప్రారంభించడం జరిగిందని, కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవని తెలిపారు. అడ్మిషన్ కొరకు కళాశాలలో నేరుగా సంప్రదించవచ్చునని సూచించారు.

TIMES OF VARTHA (26-04-2025)MA_times of varha main (13-2).qxd 4/26/2025 5:31 AM Page 3

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
26-04-2025


# ఇందిరా డైయిరీలో భూములు కోల్పోయిన వారికి పరిష్కారం చూపండి..

**ఆర్డీవోకు విన్నవించిన మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ .**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలో ఇందిరా డైరీ నిర్మాణంలో భాగంగా పేద ప్రజలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను ఇందిరా డైరీ నిర్మాణం కింద మరల ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని బోనకల్ మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ అన్నారు. ఈ తరుణంలో సాగు చేస్తున్న భూములను తిరిగి ప్రభుత్వం తీసుకోవడం వల్ల అక్కడ భూమి కోల్పోయిన నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారికి వెంటనే భూ భారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం చేయాలని, లేదా ఇందిరా డైయిరీ నిర్మాణం చేపడితే సంతోషమని తెలిపారు. ఇందిరా డైరీ కింద భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేయాలని బోనకల్ మండల కేంద్రంలో భూభారతి చట్టం అవగాహన సదస్సులో ఆర్డీవో గరిడి సరసరావును బోనకల్ మాజీ జరిగిన ఖమ్మం జెడ్పిటిసి బానోత్ కొండ కోరారు. నాటి



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుతం డిప్యూటీ సీఎం గా ఉన్న భట్టి విక్రమార్క నాడు డిప్యూటీ స్పీకర్ గా ఉన్నప్పుడు ఇందిరా డైర్ నిర్మాణానికి అక్కడ శంకుస్థాపన చేశారని, తరువాత ప్రభుత్వం మారడంతో ఇందిరా డైరీ నిర్మాణానికి చేసిన శంకుస్థావన మరుగున పడిందన్నారు. నాడు భూములు కోల్పోయిన నిరుపేదలు మా భూములు లాక్కుంటే మేము ఎలా బతకాలని నాటి డిప్యూటీ స్పీకర్ భట్టి విక్రమార్కను కోరగా భూములు కోల్పోయిన వారు కలత చెందవద్దని వారికి నష్టపరిహారం తో పాటు ఇంటికో ఉద్యోగం ఇచ్చే విధంగా కృషి చేస్తానని మాటిచ్చారన్నారు. కానీ నేడు ఆ పొలాల్లో రైతులు వరి పంట సాగుచేసు కుంటూ ఎకరానికి 35 నుండి 40 బస్తాల వరకు వరి పంటను పండిస్తున్నారని, అయితే ఆ పొలాలు ఆన్లైన్లో ప్రభుత్వ భూములుగా చూపిస్తున్నాయన్నారు.. ఇది ఒకరి సమస్య కాదని, రైతులందరి సమన్య అని అందుకే వెంటనే వారికి న్యాయం జరిగేలా చూడాలని ఆర్డీవోను ముక్తకుఠంతో కోరారు. మరల నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే అక్కడ ఇందిరా డైరీ నిర్మాణం చేపట్టాలని హద్దులు వేయడంతో భూములు సాగు చేసుకుంటున్న నిరుపేదలు తీవ్ర నిరాశకు గురువుతు న్నారన్నారు. వెంటనే వారికి నష్టపరిహారం అందజేసే విధంగా కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ జిల్లా అధికారులను కోరారు.



# 27న జరిగే చలో వరంగల్‌ని విజయవంతం చేయండి

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - రంగారెడ్డి జిల్లా



బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్ని పురస్కరించు కొని 27న వరంగల్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఎల్‌బినగర్ నియోజకవర్గం లోని చైతన్యపురి డివిజన్‌లోనీ ఫణిగిరి కాలనీ తెలంగాణ చౌరస్తాలో శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో జెండా పండగను ఘనంగా నిర్వహించారు. ఈ జెండా పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్నాలుగేళ్లు ఉద్యమం, పదేళ్లు ప్రభుత్వంలో.. ఇప్పుడు ఏడాదిన్నరగా ప్రతిప క్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ తెలంగాణ పక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కొత్తపేట, చైతన్యపురి మాజీ కార్పొరేటర్లు సాగర్ రెడ్డి, విటల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ తోట మహేష్ యాదవ్, మహిళా ప్రెసిడెంట్ నాగలక్ష్మి, చంద్రశేఖర్, ఫణిగిరి కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, రవి యాదవ్, కడియం మోహన్, ప్రవీణ్ కుమార్, సాయినాథ్ రాజ్, సాయి యాదవ్, సుబ్బు, సుధాకర్, తరుణ్, పవన్, గణేష్, వల్లీ, ఆసిఫ్, శ్రీహరి, పవన్, నరేష్, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మినీ జాబ్ మేళాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశాలు

**జిల్లా ఉపాధి కల్పన అధికారి రవి కృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశం కల్పించడం జరిగిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 80 ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా, 87 మంది హాజరయ్యారని, 25 మంది అభ్యర్థులు శ్రీవిజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెన్ కంపెనీ పోస్టులకు ప్రాథమికంగా ఎంపిక కాగా, 18 మంది అభ్యర్థులు నియామకం అయ్యారని తెలిపారు. ఈ మినీ జాబ్ మేళా కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్ రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రైలి, శ్రీవిజయ బయో ఫెర్టిలైజ్స్ ప్రైలి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు రాజు, వీరస్వామి, బాలకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీజే లతో చిద్రమవుతున్న బ్యాండ్ కార్మికుల బతుకులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నేటి కాలంలో పెరుగుతున్న సాంకేతికతతో శుభకార్యాలకు, ఫంక్షన్ లకు, సభలకు, సమావేశాలకు డప్పులు, మంగళ వాయిద్యాలు, బ్యాండ్ బృందాల అవసరం లేకుండా ఈవెంట్ ఆర్గనైజర్లు అతిశక్తివంతమైన డీజే లు ఉపయోగిస్తున్నారని, ఈ డీజే లతో బ్యాండ్ కార్మికుల బతుకులు చిద్రమవుతున్నాయని మ్యూజికల్ బ్యాండ్ అసోసియేషన్ పట్టణ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, శుభకార్యాలకు, ప్రజలు ఫంక్షన్లకు ఈవెంట్ ఆర్గనైజర్లను ఆశ్రయించడంతో వారు తమ కస్టమర్లను ఆకర్షించడానికి శక్తివంతమైన టు పిన్, ఫోర్ పిన్ డీజేలను వాడుతూ, శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. డీజే లో వచ్చే మ్యూజిక్ మోజులో పడి, నృత్యాలు చేస్తూ, యువకులు ఎందరో గుండపోటుతో మరణించారని తెలిపారు. ఈ డీజే ల వినియోగంతో బ్యాండ్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఉపాధి లేకపోవడం తో తీసుకొచ్చిన అప్పులను తీర్చలేక, కుటుంబాన్ని పోషించలేక, మానసికంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని బ్యాండ్ కార్మికులందరూ అసోసియేషన్ గా ఏర్పడి తమ హక్కులు సాధించుకోవడానికి పోరాటం చేస్తున్నామని తెలిపారు.



డీజే లను ప్రభుత్వ అధికారులు నిషేధించాలని, అనుమతులు ఇవ్వరాదని, ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తాజుద్దీన్ బాబా, కోశాధికారి ఎండి సలీం, ఉప కోశాధికారి ఎండి అక్తర్ పాషా, సహాయ కార్యదర్శి వినోద్, సభ్యులు సాయికృష్ణ, చోటామియా, పడిగల అఖిల్, ఎండి సుకూర్, ఎండి అఫ్జల్, శశిధర్, దుర్గం శ్రీనివాస్ లు పాల్గొన్నారు

# జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వి పూర్ణచంద్రరావు బాధ్యతల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వి పూర్ణచంద్రరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# విద్యార్థుల కొరకు వేసవి విజ్ఞాన శిబిరం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



విద్యార్థుల కొరకు వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సైన్స్ వేసవి శిబిరం -2025ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిత్య జీవితంలో సైన్స్ ఎంతగా ఉపయోగపడుతుందో విద్యార్థులు నిశితంగా గమనించాలని, వాటి వెనుక ఉన్న సూత్రాలను అర్థం చేసుకోవాలని తెలిపారు. చాలా మంది సైన్స్ సూత్రాలను తెలియకుండా వినియోగిస్తున్నారని, సైన్స్ లోని సూత్రాలను తెలుసుకునేందుకు వేసవి శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశాల వారిగా నేర్చుకుంటారని, కానీ ఇక్కడ ఆలోచనలోకి వచ్చే ప్రతి సమస్యను పరిష్కారం తెలుస్తుందని, ప్రతి విద్యార్థి ఆలోచన శక్తిని పెంపొందించుకునేలా ఈ శిబిరం విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత పెరుగుతున్న దృష్ట్యా శిబిరానికి వచ్చే విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇప్పటి వరకు 186 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిలో 120 మందికి అవకాశం కల్పించడం జరిగిందని, విద్యార్థులను ఆలోచింపజేసేలా ప్రయోగాలతో విషయ పరిజ్ఞానాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు చౌదరి శ్రీనివాస్, సత్యనారాయణమూర్తి, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి మహేశ్వర్రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా టీజీఈజేఏసి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-






జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని టిఎన్జీవో భవనం నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, అనంతరం దాడిలో మృతి చెందిన మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిజిఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ, భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వారికి అన్ని రకాల సహాయక సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా ఉగ్రవాదులు అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టీజీఈజెఏసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే వనజా రెడ్డి మాట్లాడుతూ, తీవ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు పార్వతి సత్యనారాయణ, జిల్లా అడిషనల్ ప్రధాన కార్యదర్శి కే శంకర్, నాయకులు జి చక్రపాణి, ఎల్ కృష్ణ, ఎస్ వెంకటేశ్వర్లు, ఏ సుభాష్, జి సుమీత్, పి సంజీవ్, ఏ రమేష్, డి వేణుగోపాల్, పి సత్తయ్య బి ప్రభాకర్, శ్రీపతి బాపురావు, పొన్న మల్లయ్య, దుర్గాప్రసాద్, కెవిఎల్ఎన్ మూర్తి, రాజేశ్వర్, భూముల రామ్మోహన్, ఏ సుధాకర్, బి మోహన్, జి రాజా వేణు, సిహెచ్ బాపూ, బి మనోజ్, ఎం జయకృష్ణ, ఎస్ గంగాధర్, బి రవీందర్, ఎస్ కిషన్, బాలకృష్ణ, ఆర్ రవికిరణ్, బి శ్రావణ్ కుమార్, ఏ సునీత, ఎన్ గోపాల్, మోసిన్ అహ్మద్, బి వెంకటరమణ, ఏ సతీష్ కుమార్, జే రామ్ కుమార్, ఎండి అజార్, తిరుపతి, వెంకటేశం లు పాల్గొన్నారు.

# బూర్గుల్‌లో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



టైమ్స్ ఆఫ్ వార్త- గాంధారి

గాంధారి మండలంలోని బూర్గుల్ గ్రామంలో శుక్రవారంమండల పశు వైద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలో గాలి కుంటూ వ్యాధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు టీకాలు వేశామని, ముందస్తు జాగ్రత్తగా పశువులు రో గాల బారిన పడకుండా టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి ఏ సురేష్, హెచ్ ఏ గంగాధర్, మట్టారెడ్డి, గోపాల మిత్రులు రాములు, ప్రసాద్ శివాజీ పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎండి షబ్బరుద్దీన్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కాశ్మీర్ లోని పహల్గంలో మంగళవారం మారు పోలీస్ వేశంలో వచ్చి, విచక్షణ రహితంగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను గుర్తించి, వారిని కఠినంగా శిక్షించాలని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎండి శబ్బరుద్దీన్, ఇమాం అజాం ఆలీ, మసీదు కమిటీ అధ్యక్షుడు గులాం మొహిద్దిన్ లు డిమాండ్ చేశారు. ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని అస్రా మసీదులో ఎంఐఎం, మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఉగ్రదాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 25 లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగ్రదాడికి కారణమైన పాక్ ప్రభుత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ఒంటరిని చేయాలని, వాణిజ్య, వ్యాపార, పర్యాటక రంగాలపై ఆంక్షలు విధించాలన్నారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో అలజడి సృష్టించడమే ఉగ్రవాదుల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, దేశవ్యాప్తంగా పౌరులందరూ ఈ ఘటనను ముక్తకంఠంలో ఖండించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు నిజాం, అజారుద్దీన్, జుబేర్, కలీం, సుల్తాన్, మజార్, సలావుద్దీన్, షఫీ, చాంద్ పాషా, సమీర్, తాజ్, హఫీజ్, కబీరుద్దీన్ లు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని శనివారం మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గాంధారి మాజీ సర్పంచ్ మాజీ ఏఎంసీ చైర్మన్ పెద్ద బూరి సత్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధారి మండలంలోని అన్ని గ్రామాల ప్రజల కోసం ఉచిత మెడికల్ క్యాంపులు, ఉచిత వైద్య శిబిరం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ గాంధారి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ క్యాంపులో అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్స్ ద్వారా బీపీ షుగర్ పరీక్షలు చేసి ఉచితంగానే డాక్టర్ సంప్రదింపులు జరుగుతాయని అలాగే మోకాళ్ళ నొప్పులకు నడుము నొప్పులు దగ్గు దమ్ము జ్వరం నడుము నొప్పి ఆయాసం తలనొప్పి ఆకలి లేకపోవడం దురద బలానికి మందులు, చిన్నపిల్లలకి మరియు రక్తం తక్కువ ఉన్నవారికి మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు.అదే విధంగా రక్త పరీక్షలు ఎక్స్రేలు స్కానింగ్, లు మెదడు మరియు మోకాళ్ళకు, నడుముకి ఎమ్మారై స్కానింగ్ లో ఆపరేషన్లు ఉన్నవారిని ఎంపిక చేసి ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా చేస్తారని డాక్టర్ల క్యాంపు బృందం వారు తెలిపారు.

# సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని గొల్లడి తండాలో శుక్రవారం రోజు ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంటనే స్పందించి సీసీ రోడ్డు నిర్మాణం కొరకు 10 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ గణేష్ నాయక్ ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి శంకర్ నాయక్, గ్రామ అధ్యక్షులు ధనరాజ్,శ్రీచంద్,బలిరామ్, సాయిరాం,శ్రీహరి,సర్దార్,రావు సింగ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# స్నేహితుడి కుమార్తెకి అండగా నిలిచిన మిత్ర బృందం..

- రూ.30 వేల ఆర్థిక సాయం అందజేత..
- చేబ్రోలు గౌతమి కుటుంబానికి అండగా ఉంటాం : మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి స్నేహబంధంతో ఉదారతను. చాటిన బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ స్నేహ బృందం. మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చేబ్రోలు సైదులు రాదా (లేటు) దంపతులు ఇటీవల కాలంలో అకాల మరణం చెందారు. అయితే సైదులు కుమార్తె చేబ్రోలు గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరం ఖమ్మం కృష్ణవేణి కాలేజీలో చదువుతున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22 న విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో గౌతమి ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి కాలేజీ టాపర్గా నిలిచింది. గౌతమి తండ్రి చేబ్రోలు సైదులు గతంలో తాపీ పని చేస్తూ ఉండేవాడు. అయితే కొంత ఆర్థిక ఇబ్బందుల కారణంగా 2024 మే నెలలో ఆమె తల్లి మృతి చెందింది. భార్య చనిపోయిన తరువాత భర్త సైదులు మనస్థాపం చెంది భార్య చనిపోయిన ఏడు నెలల వ్యవధిలోనే సైదులు కూడా చనిపోయాడు. ఏడు నెలల వ్యవధిలోనే గౌతమి తల్లిదండ్రులను కోల్పోయింది. తల్లి తండ్రి లేని అనాధగా మిగిలిపోయింది. అయినా సరే తల్లి తండ్రి లేకపోయినా పట్టుదలతో బాబాయి పిన్ని, నాయనమ్మ తాతయ్యల ప్రోత్సాహంతో చదువే లక్ష్యంగా పెట్టుకొని బాగా చదవాలనే సంకల్పంతో ఇంటర్ ఖమ్మం కృష్ణవేణి కాలేజీలో చేరింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీనితో తల్లి తండ్రి లేకపోయినా ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన గౌతమిని కాలేజీ యాజమాన్యం, రావినూతల గ్రామస్తులు అభినందించారు. గౌతమి తండ్రి గతంలో కూలి పని చేసుకుంటూ స్నేహితులను ఎక్కువగా సంపాదించుకున్నాడు. తన తండ్రి స్నేహబంధమే నేడు తన కూతురు గౌతమికి అండగా నిలిచింది. ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన గౌతమికి తన తండ్రి సైదులు స్నేహితులు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ స్నేహ బృందం శాలువతో సత్కరించి 30 వేల రూపాయలు చెక్కును గురువారం ఆర్థిక సహాయంగా అందించి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులు, బోనకల్ మాజీ జడ్పిటిసి బానోత్ కొండ మాట్లాడుతూ... చిన్ననాటి నుంచి కలిసి మెలిసి తమతో పాటు పనిచేసిన చేబ్రోలు సైదులు ఆకాల మరణాన్ని తమ స్నేహ బృందం జీర్ణించు కోలేకపోఉందని, ఆ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించామని అన్నారు. అందరూ కలిసి తమ స్నేహితుడి కూతురు ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించినందుకు 30 వేల రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా అందించామన్నారు. గౌతమి ఇలాగే పట్టుదలతో చదివి భవిష్యత్తులో మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, చనిపోయిన తన తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. ముందు ముందు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని, గౌతమి చదువుకు, తన కుటుంబానికి తన తండ్రి సైదులు స్నేహితులుగా మేము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. తనకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో బోనకల్ గ్రామపంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ బాదావత్ హుస్సేన్, చిరునోమూల వైస్ ప్రెసిడెంట్ నీలకంఠం రాము, మోదుగు శ్రీనివాసరావు, అవును నాగేశ్వరావు, బానోతు మురళి, తేళ్లూరి రమేష్, బోడ శ్రీనివాస్ (యోగి) ఆంగోతు సైదా, బోరా కృష్ణ-బానోతు సాయి తరుణ్, మూడవత్ శివ సాయి, శ్రీరామ్, స్నేహితులు, గౌతమీ

# భూ భారతితో శాశ్వత పరిష్కారం

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



వివాదాల పరిష్కారానికి నూతన ఆర్.ఓ.ఆర్. భూ భారతి చట్టం శాశ్వత పరిష్కారం చూపుతుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. గురువారం బోనకల్ మండల కేంద్రంలోనీ ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతో మంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూ భారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందని, భూ భారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నార ని, వీరి సమస్యలు పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుం దని తెలిపారు. అంతకుముందు ఆర్డీఓ నరసింహారావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. కార్యక్రమంలో డిపిఓ ఆశాలత, బోనకల్ మండల ప్రత్యేక అధికారి విజయ భాస్కర్ రెడ్డి, తహసీల్దార్ పున్న చందర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, ఎంపిడివో ఆర్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ఎన్ఎస్పీ డిఇ వెంకటేశ్వర్లు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వర రావు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ కేంద్రంలో డ్రగ్స్ నిర్మూలనపై వినూత్న ప్రచారం

## ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు సేవ్ లైఫ్

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్లలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రాచకొండ ప్రభాకర్ డ్రగ్స్ నిర్మూలనకు వినూత్న ప్రచారం చేస్తున్నారు. ఐకేపీ కేంద్రంలో మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం, డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు, నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలను పంచుతూ వినూత్న ప్రచారం. పిల్లలు పెద్దలు డ్రగ్స్ కు మధ్యానికి బానిస కాకూడదని ప్రచారం, తన స్నేహితుడు మద్యంకు బానిసై అనారోగ్యంతో మరణించడంతో మన స్థాపన గురైన ఉపాధ్యాయుడు. మైక్ లో మాట్లాడుతూ విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నాడు.

# బీర్కూర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999ు 2000 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. తోటి విద్యార్థులతో ఆనందంగా గడిపారు. విద్యాబుద్ధులను నేర్పిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఉగ్రదాడి అమానుషం

## కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

జమ్ము కాశ్మీర్లోని పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కాసర్ల గణేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మానవత్వాన్ని మరిచి క్రూరంగా హత్యకు పాల్పడిన ఘటన యావత్ దేశాన్ని కలిచివేసింది అన్నారు. ఈ దాడిని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఉగ్ర దాడిలో మృతి చెందిన 28 మంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఒక్క పాకిస్తానీని ఉండనివ్వొద్దు

(మొదటి పేజీ తరువాయి)..

తమ తమ ప్రాంతాల్లో ఉంటున్న పాకిస్తానీ జాతీయులను గుర్తించి, వారిని తిప్పిపంపేలా చూడాలని కూడ ముఖ్యమంత్రులను కోరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. వీసాల రద్దు ఆదేశం హిందు పాకిస్తానీ జాతీయులకు ఇదివరకే జారీ చేసిన దీర్ఘ కాలిక వీసాలకు వర్తించదు. అవి 'చెల్లుబాటులో ఉంటాయి.' పహల్గామ్ దాడికి సీమాంతర సంబంధాలు ఉండడంపై పాకిస్తానీ జాతీయులకు వీసా సర్వీసులను వెంటనే నిలుపుదల చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. 26/11 ముంబయి ఉగ్ర దాడి దరిమిలా దేశంలో పౌరులను లక్షంగా చేసుకున్న హీనమైన ఉగ్ర దాడి అది. అదనంగా సార్క్ వీసా పొడిగింపు పథకం (ఎస్‌విఇఎస్) కింద భారత్‌కు ప్రయాణించేందుకు పాకిస్తానీ జాతీయులను అనుమతించబోమని, ఎస్‌విఇఎస్ వీసా కింద ప్రస్తుతం భారత్‌లో ఉన్న పాకిస్తానీ జాతీయుడు ఎవరైనా 48 గంటల్లోగా దేశం వదలి వెళ్లాలని కూడా ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఆ గడువు శుక్రవారంతో ముగిసింది. పహల్గామ్ మారణకాండలో పాత్ర ఉన్న ప్రతి ఉగ్రవాదిని, వారి 'మద్దతుదారులను' భారత్ 'గుర్తించి, ఆచూకీ తీసి, శిక్షిస్తుంది' అని, హంతకులను 'భూమి చివరి వరకు ' వెంటాడుతుందని ప్రధాని నరేంద్ర మోడీ గురువారం విస్పష్టంగా ప్రకటించారు. మరొక వైపు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా దౌత్యపరంగా దాడిని భారత్ ముమ్మరం చేసింది. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో పార్టీలతో సంబంధం లేకుండా నాయకులు అందరూ ఉగ్రవాదంపైన, ఉగ్ర శిబిరాలపైన కఠిన చర్య తీసుకోవాలని కోరారు.

# ఉగ్రవాద, మతోన్మాద దాడులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జమ్ము కాశ్మీర్ లోని పహాల్గావ్ వ్యాలీలో ఉగ్రవాదుల కాల్పుల సంఘటనలో చనిపోయిన పర్యాటకులకు నివాళి అర్పిస్తూ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి లోని ఎన్ ఆర్ భవన్ గాయత్రి చౌరస్తా - భగత్ సింగ్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రాణాలు కోల్పోయిన వారికి భగత్ సింగ్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పరుచూరి శ్రీధర్ మాట్లాడుతూ ఉగ్రవాదులు ఏదో ఒక మతం ముసుగు వేసుకుని వచ్చి పర్యాటకులపై మారణ ఖాండ సృష్టించి దేశం లోని ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఈ విధానాలు ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వారం క్రితం ఇంటలిజెన్స్ వ్యవస్థ హెచ్చరికలు ఉన్న కేంద్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యం మూలంగా 26 మంది సామాన్య ప్రజల ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందన్నారు. కాశ్మీర్ ఖనిజ సంపద, వనరులు కొల్లగొట్టడానికి ప్రజల జమ్ము కాశ్మీర్ ప్రజల మధ్య మత ఘర్షణలు సృష్టించి వారి సంపద, వ్యాపారం ధ్వంసం చేయడానికి కొంత మంది కార్పోరేట్ శక్తులు ఇలాంటి విధ్వంసాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. దేశంలో ఏదో ఒక రాష్ట్రం లో ఎన్నికలు రాబోతున్నాయి అంటే ఇలాంటి మారణ హెూమాలు, బాబు దాడులు వినాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. 370 ఆర్టికల్ రద్దు, నోట్ల రద్దు వలన ఇక ఉగ్రవాదం అంతం అన్న పాలకులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. మత ఘర్షణలే ఎన్నికల పెట్టుబడిగా చూస్తున్న పాలకుల విధానాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, న్యూడెమోక్రసీ నాయకులు సాయి రెడ్డి, మల్లికార్జున్, శివకుమార్, సత్యము, రమేష్, అరుణా, గంగాధర్, భారతి, లక్ష్మీ, సంజన, మోహన్, నర్సింగ్ రావు, భాస్కర్, నతన్యల్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఫీల్డ్ వెరిఫికేషన్ విజయవంతం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల ఫీల్డ్ వెరిఫికేషన్ కార్యక్రమం శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో గ్రామ సచివాలయ సిబ్బంది నేతృత్వం వహించారు.ఫీల్డ్ వెరిఫికేషన్ కార్యక్రమం లో గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నం నాయకులు గాండ్ల రమేష్, రాము రాథోడ్, మేకల వెంకటేశం, కిరణ్ రాథోడ్ తదితరులు పాల్గొని తన సామాజిక బాధ్యతను చాటిచెప్పారు. గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, అవసరాలు, అర్హతలు గురించి అధికారులకు తెలియజేశారు.ఈ సందర్భంగాఎంపీడీవోమాట్లాడుతూ, "ఇందిరమ్మ హౌసింగ్ పథకంలో అర్హతగల ప్రతి కుటుంబాన్ని గుర్తించేందుకు ఈ ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుంది. ప్రజల సహకారం ఎంతో కీలకం," అని తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధిలో ఒక కీలకమైన అడుగుగాఅభిప్రాయపడుతున్నారు స్థానికులు.

# జూలై మాసంలో ఉపాధ్యాయ శిక్షణ తరగతులు నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలనే ఆలోచన సరియైనది కాదని, మండు టెండల్లో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ఆరోగ్య దృష్ట్యా ఎన్నో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అంతే కాకుండా కొందరు ఉపాధ్యాయులు ఓపెన్ డిగ్రీ, ఓపెన్ పీజీ, వివిధ పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది.అధికారులు మాత్రం ఏసి లలో కూర్చొని పని చేసుకుంటారు, మా ఉపాధ్యాయులకు మాత్రం 45 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న వేసవి సెలవులో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంవ్యతిరేకస్తున్నాము.జూన్ ప్రారంభంలో కానీ జులై లోకానీ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం సరిగా అలోచించి నిర్ణయాలుతీసుకోవాలని కామారెడ్డి జిల్లా ఎస్టిటిఉపాధ్యాయ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాల సంతోష్ అన్నారు.

# ఆవులను తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీ వాటర్ ఫిల్టర్ వద్ద అర్ధరాత్రి రెండు బులోరా వాహనాల్లో గోవులను తరలిస్తున్నారు హిందు వాహిని నాయకులు బిజెపి నాయకులు సమాచారంతో పోలీసులు బాన్సువాడ పోలీస్ శాఖ వారు పట్టుకోవడం జరిగింది 26 గోవుల ను రెండు వాహనాలను తరలించిన దుండగులను వాహనాలను పట్టుకుని గోశాలకు తరలిం చారు బాన్సువాడ ఎస్సై అశోక్ కుమార్ వారి సిబ్బంది పోలీస్ శాఖ వారు పేర్కొన్నారు.

# బాన్సువాడలో ముస్లిం సోదరులు ర్యాలీ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పహాల్గం ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరులకు మౌనం పాటిస్తూ బాన్సువాడ పట్టణంలో ఇందిరా గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పట్టణ ముస్లిం సోదరులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాం ఎన్నటికీ ఇలాంటి చర్యలను అంగీకరించదని, ఈ దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని వారు భారత ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణంలోని మైనార్టీ సోదరులు, తదితరులు, పాల్గొన్నారు.

## వర్ని మండల కేంద్రంలో...

పహాలగం ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరులకు మౌనం పాటిస్తూ బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం నుండి సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వరకు వివిధ గ్రామాల ముస్లిం సోదరులు ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇస్లాం ఎన్నటికీ ఇలాంటి చర్యలను అంగీకరించదని, ఈ దాడికి పాల్పడిన ముష్కరులను కట్నంగా శిక్షించాలని వారు భారత ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ని మండలంలోని వివిధ గ్రామాల మైనార్టీ సోదరులు, తదితరులు, పాల్గొన్నారు.

# వడదెబ్బపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలోని నసూర్లబాద్ మండల కేంద్రంలోని సమీకృత భవనంలో మండల పరిషత్ ఆధ్వర్యంలో వడదెబ్బ గురించి గ్రామ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నసురుల్లాబాద్ ఎంపీడీవో సూర్యకాంత్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగ గిరీష్, ఏఎన్ఎమ్ లు, ఆశ వర్కర్లు, గ్రామ కార్యదర్శులు, తదితరులు, పాల్గొన్నారు.



TIMES OF VARTHA (26-04-2025)MA_times of varha main (13-2).qxd 4/26/2025 5:31 AM Page 5





# భూ భారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు

## అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి' (ఆర్.ఓ.ఆర్) చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. నిజామాబాద్ జిల్లా సిరికొండ, ఇందల్వాయి మండల కేంద్రాలలోని రైతు వేదికలలో భూభారతి నూతన చట్టంపై రైతులకు శుక్రవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మే మొదటి వారంలో ప్రతి జిల్లాలో ఒక మండలంలో ప్రయోగాత్మక అమలు జరిపిన మీదట అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. అధికారులు గ్రామాలకు వచ్చి రైతుల నుంచి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని సూచించారు. నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు




ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూ వివాదాల విషయంలో అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం సమకూరుస్తారని సూచించారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ. చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. కాగా, సాదాబైనామా దరఖాస్తుల క్రమబద్ధీకరణకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఇంకనూ ఈ నూతన చట్టంలో ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుంటుందనే దానిపై సలహాలు సూచనలు అందించాలని అన్నారు.

### సమస్యలు పరిష్కరించాలని వినతి

స్థానికంగా నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రజాప్రతినిధులు, రైతులు కలెక్టర్ ను కోరారు. సిరికొండలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ.., కాళేశ్వరం 21, 22 ప్యాకేజీ పెండింగ్ పనులను పూర్తి చేసి, సిరికొండ దర్పల్లి మండలంలోని 50 వేల ఎకరాలకు సాగునీటి వసతి సమకూర్చేలా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కలెక్టర్ ను కోరారు. అలాగే, చెరువుల నుంచి నల్లమట్టి తరలించేందుకు రైతులకు అనుమతించాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కూడా మట్టి తరలింపునకు అవకాశం కల్పించాలని, రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు పంపిణీ చేయాలని, రైతులకు ఇదివరకు 522 సర్వే నెంబర్ లో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించి సమగ్ర సర్వే ద్వారా భూముల హద్దులు చూపాలని కోరారు. వీటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సదస్సులలో నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతికి సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండల కేంద్రంలోని మాదవీ హైస్కూల్లో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదివి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాదించిన పాఠశాల పూర్వవిద్యార్థిని గోవూరి మహితను పాఠశాల యాజమాన్యం,ఉపాద్యాయ బృందం శుక్రవారం ఘనంగా సన్మాణించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సురేష్ గౌడ్ మాట్లాడుతూ, తమ పాఠశాలలో చదివిన గోవూరి మహిత పంచాయతీ సెక్రెటరీగా, విఆర్ఓగా, గ్రూప్ 4లో జూనియర్ అసిస్టెంట్ గా ఇటీవల జూనియర్ లెక్చరర్గా ఇలా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాదించడం పాఠశాలకు గర్వకారణమన్నారు.తమ పాటవాలలో చదివిన విద్యార్థిని భవిష్యత్ లో మరిన్ని ఉన్నత ఉద్యోగాలు సాదించి బావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. గోవూరి మహితను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాదించి తల్లి తండ్రులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని ఆయన ఆకాంక్షించారు.మహితతో పాటు ఆమె తల్లి తండ్రులను కూడా పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మాణించారు.ఈ సందర్భంగా గోవూరి మహిత మాట్లాడుతూ...నాకు చిన్నతనం నుండి విద్యాబుద్దులు నేర్పిన పాఠశాల యాజమాన్యం అందించినకృషి, పట్టుదల తో తాను నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాదించినట్టు ఆమె తెలిపారు. తాను ఉన్నత చదువులు చదవడంలో, ఉద్యోగాలు సాదించడం లో మాదవీ హైస్కూల్ పాఠశాల అద్యాపక బృందం,యాజమాన్య అందించిన ప్రోత్సాహం మరువలేనిదని,వారందరి ప్రోత్సాహం వలనే తాను నాలుగు ఉద్యోగాలు సాదించానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపకులు సురేష్ గౌడ్, మాదవీ, శంకర్, లింగం, కల్యాణి, జయశ్రీ, బాబు కిరన్, మాణిక్యం,శంకర్,స్వప్న,అపూర్వ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# కల్దుర్కిలో ప్రారంభమైన అఖండ శివనామ సప్తహా...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో ఎనిమిదవ అఖండ శివనామ సప్తహ శుక్రవారం నుండి వచ్చే నెల 2వరకు శ్రీ సోమలింగేశ్వర ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.వచ్చే నెల 2వ తేదీ నాడు శ్రీశ్రీశ్రీ విరుపక్షా మహరాజ్ అఖండ శివనామ సప్తహ లో పాల్గొని భక్తులకు ప్రవచనలు చేస్తారు చేస్తారని తెలిపారు. చివరి రోజు భక్తులకు మహా హాంగర్గ నాగ్ నాథ్,చెన్నప్ప ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ అధ్యక్షుడు హనుమంతరావు,వీడిసి అధ్యక్షుడు బంటు గంగాధర్,ఎండోన్ మెంట్ అధ్యక్షుడు కుర్లే సాయిలు,మాజీ సర్పంచ్ లు నానా పటేల్, ప్రకాష్ పటేల్,ఎంపీటీసీ లక్ష్మీ రాజన్న,దిగంబర్ గురూజీ, రామ్ జి,లచ్చప్ప పటేల్ ,ఆలూరు సాయి,దత్తు పటేల్,కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు ,భక్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని ముక్తకంఠంతో ఖండించిన ముస్లింలు, అఖిలపక్ష నాయకులు

- మతం కన్న మానవత్వం మిన్న అనీ నిరూపించిన కాశ్మీరీ ముస్లింలు..

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఈనెల 22న జమ్ము కాశ్మీర్లోని పహల్గాం బైస్రాన్ వారిలో ఉగ్రవాదులు అమానవీయంగా జరిపిన దాడిలో 26 మంది పర్యటనలు మృతి చెందిన సంఘటనను నిరసిస్తూ యాదాద్రి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ముస్లిం నాయకులు, వివిధ రాజకీయ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీలు నిర్వహించారు. ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఉగ్రవాద ముష్కర్లు జరిపిన దాడి దుర్మార్గమైనదని విమర్శించారు. భారత దేశ వాసులమందరం ముందు మనం మనుషులం, తదనంతరం మతం, పుష్కరులు జరిపిన దాడులతో గంగ జమున తహజీభ్ ను మరువరని తెలిపారు. భారతదేశంలో జమ్ము కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ముస్లింలు, ఇతర మతస్థులు లందరూ కలిసి మెలిసి ఉంటారని వివరించారు, ఉగ్రవాదులు జరిపిన దాడి కారణంగా సమాజంలో చీలిక తేవడానికి దోహదపడుతుందని ముస్లిం నాయకులు వివరించారు. జమ్ము కాశ్మీర్లో కలిగి ఉన్న పహల్గాం లోని బైస్రాన్ వ్యాలీలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 2000 మంది పర్యటకులు వెళ్లారు. జమ్ము కాశ్మీర్లో అణువు అణువు భద్రతా దళాలు స్థానిక పోలీసుల పహరా ఉంటుందని, అయితే పర్యటకులు సేద తీసుకుంటున్న పరిసర ప్రాంతాలలో సైన్యం, మిలిటరీ, పారా మిలిటరీ దళాలు, స్థానిక పోలీసుల భద్రతను అక్కడి పోలీసులు ఉంచకపోవడంతో అదును చూసి పాకిస్తాన్ ప్రేరేరిత ఉగ్రవాదులు పర్యటకులపై కాల్పులు జరపడంతో వివిధ మతాలకు చెందిన 26 మంది పర్యటకులు తమ ప్రాణాలను కోల్పోయారని వారు అన్నారు. నిఘా, భద్రత వైఫల్యం వల్లనే ఉగ్రవాదులు కాల్పులకు తెగబడి సాఫీగా అటవీ ప్రాంతం గుండా తప్పించుకొని పోగలరని ముస్లిం సంఘాల నాయకులు ఆరోపించారు. ఉగ్రవాదులు జరిపిన దాడిలో ప్రాణాలను దక్కించుకొని గాయపడ్డ వారిని అక్కడి కాశ్మీరీ ముస్లింలు వారి శాలువలతో కట్టుకొని భుజాలపై ఎక్కించుకొని సమీపంలోని ఆసుపత్రులకు తరలించిన సంఘటనలు వారి ఉదారత్వాలను నిరూపించారన్నారు. ఈ దాడులకు తెగబడినవారు లష్కర్ ఎ తోయిబా కు అనుబంధ సంస్థగా, దాని పేరు ది రెసిస్టెంట్ ఫ్రంట్ బాధ్యత వహిస్తూ ప్రకట జరిపిన విషయం తెలిసిందే అని అన్నారు. ఈ సంస్థ కు చెందిన టెర్రరిస్టులను ఎటువంటి పరిస్థితుల్లో పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతేగాక దేశభద్రతను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్లాహుల్ ముస్లిమీన్ అధ్యక్షులు ఏమే రహీం, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయుద్దీన్ గౌరీ, టిపిసిసి




నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ముస్లింలు

ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జాంగిర్ లు, భువనగిరి గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అవేష్ చితి, మాజీ చైర్మన్ ఎనబోంయన ఆంజనేయులు,సాజిద్, నజీర్, సిపిఐ ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్, వాల్ చౌదరి, గోదాం షరీఫ్, మౌలానా ఫిరోజ్, మహమ్మద్ హాష్మి మహమ్మద్ సలావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.




టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

# జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా జడ్జిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన జిల్లా న్యాయమూర్తి జీ.వీ.ఎన్. భరతలక్ష్మిని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ఆమెకు పూల మొక్కను అందించి స్వాగతం తెలియజేశారు. ఇరువురు కొద్దిసేపు భేటీ అయ్యి జిల్లా స్థితిగతులపై చర్చించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ అన్నారు.

# ఇది రైజింగ్ తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)..

అలీన విధానాన్ని తీసుకొని ప్రపంచానికి దిశా నిర్దేశం చూపారన్నారు. సుదీర్ఘకాలం తర్వాత ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆర్థిక, రాజకీయ సామాజిక అసమానతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అహింస, సత్యం, సామాజిక న్యాయం అనే మూడు ప్రాథమిక మూల సిద్ధాంతాలతో మరోసారి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ భారత్ సమ్మిట్ ద్వారా దిశా నిర్దేశం చేస్తుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాల ఆధారంగా భారత్ సమ్మిట్ జరుగుతుందని, ఈ సమ్మిట్ లో శాంతి కాముకులు, ప్రపంచ న్యాయం కోరుకునే వారు (గ్లోబల్ జస్టిస్) ప్రోగ్రెసివ్ ఆలోచనలు కలిగిన వారు 8 ప్యానెల్స్ గా చర్చల్లో పాల్గొన్నారని ఆయన తెలిపారు.

# పహాల్గామ్ దాడిలో మరణించిన వారికి నివాళులు... కొవ్వొత్తులతో ర్యాలీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



జమ్మూ కశ్మీర్ లోని పహల్గామ్ వ్యాలీలో ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ శుక్రవారం ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించి శివాజీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించరు.ఈ సందర్భంగా సూరకిరణ్ మాట్లాడుతూ... పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తోయిబా,దాని అనుబంధ సంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.ఉగ్ర మూకలు పర్యాటకుల మతం,గుర్తింపు కార్డులు అడిగి మరీ చంపడం తీవ్రంగా పరిగణిం చాలని,భారత దేశం అన్ని మతాలను, ధర్మాలను గౌరవించే దేశం అని తెలియజేశారు.భారత దేశంలో ఉన్న హిందువులు ఇక్కడ ఉన్న వారిని గుర్తింపు కార్డులు అడిగి లష్కరే తోయిబా ఉగ్ర మూకలు చేసినట్టు చేస్తే ఇక్కడ ఒక్కడు కూడా మిగలడని హెచ్చరించారు.ఇకనైనా పాకిస్థాన్ దొంగ చాటు దెబ్బతీయడం,కాల్పులు ఆపాలని దమ్ము ధైర్యం ఉంటే ఎదురుగా వచ్చి నిలబడి పోరాడాలని సవాల్ విసిరారు.ఉగ్రవాద దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గెంటే శ్రీనివాస్,గుండ శ్రీనివాస్, పరశురాం, మదన్మోహన్, వెంకన్న, సంతోషం, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 444 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలం మదన్ పల్లి తండా, మదన్ పల్లి క్యాంపు, సాట్లాపూర్ తండాలలో, 444 పశువులకు పశువైద్యలు గాలికుంటు నివారణ టీకాలు శుక్రవారంవేశారు. ఈ సందర్భంగా పశువైద్యాది డాక్టర్ లు కిరణ్ దేశపాండే మరియు ఉమామసహెర్ మాట్లాడుతూ, పశు వైద్య, పశువర్ధక శాఖ ఆధ్వర్యములో పశువుల ఈ టీకాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయముతో నిర్వహించే ఈ గాలికుంటు నివారణ టీకాలను, పశువులు కలిగిన ప్రతి పాడి రైతు వినియోగించుకోవాలన్నారు. పశువులు పునరోత్పత్తి సామర్థ్యం తగ్గకుండా చూడాలని, పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య డాక్టర్ ల పాటు, టీ వినిత వి ఎల్ వో. ఆర్ కళ్యాణి జె వి ఓ, అహ్మద్ పాషా వి ఏ, గంగాధర్, శ్యామల, పుష్ప, గోపాల మిత్రులు,పశువులు కలిగిన రైతులు పాల్గొన్నారు.



# రేవంత్ రెండు జాతీయ పార్టీల సీఎం

(మొదటి పేజీ తరువాయి)..




తెలంగాణకు కృష్ణా జలాల్లో నష్టం జరుగుతున్నపుడు నల్లగొండ బహిరంగ సభలో కేసీఆర్ గర్జిస్తే.. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుందన్నారు. కేసీఆర్కు ఎప్పుడు, ఏం మాట్లాడాలో తెలుసునన్నారు. ఆయన ప్రజల్లో లేరంటూ విమర్శలు చేయడం తగదని, గెలిపించిన ప్రజలకు దగ్గరగా ఉన్నారని చెప్పారు. గజ్వేల్ ప్రజలకు కేసీఆర్ అందుబాటులో ఉన్నారని, రోజూ ఆయన వద్దకు వందల మంది వచ్చి వెళ్తున్నారని తెలిపారు.

కేసీఆర్ ఏం చెబుతారా అని.. : కాంగ్రెస్ అసమర్థ పాలన, ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఏం చేయబోతోందన్న ఆసక్తి అందరిలోనూ నెలకొందని కేటీఆర్ అన్నారు. వరంగల్ సభ ద్వారా కేసీఆర్ ఏం చెబుతారా అని తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ సభకు ప్రజలు లక్షలాదిగా తరలివచ్చే అవకాశం ఉందని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ సభా వేదిక తెలంగాణ ప్రజలకు విశ్వాసం కల్పిస్తామన్నారు.